వృషాధిప శతకము.

ఇది

తూర్పుగోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా

అలమూరు నివాసి

పెనుమత్స మహాదేవ కవిచే

రచియింపఁబడి,

అమలాపురము తాలూకా గెద్దనపల్లి నివాసులగు

మ॥ రా॥ శ్రీ బుద్ధరాజు రంగరాజావారి

ద్రవ్యసహాయమున గ్రంథకర్తచే

ప్రకటింపఁబడినది.

మొదటి కూర్పు 1000 ప్రతులు

రామచంద్రపురమున

పల్లె వేంకటనారాయణరావుగారి

శ్రీ ఆనందతీర్థ ముద్రాశాలయందు

ముద్రితము.

1939

 [వెల రు 0—2—0

[illegible], శ్రీరామలక్ష్మీ [illegible]
[illegible] శారదశ్వచంద్రములవన్, విఖ్యాతిచేహుణా వి
ద్యోపేత ప్రముఖసుతుల్ గనిరి వి, ద్యోపేతులై యీకయి
గావాడంగల రాప్త బంధువుల వే, డ్కన్ రంగరాజాగ్రణీ.

సీ. నిరుపమానుండైన, నరసింహరాజ వ
ర్యుండేల సద్గుణా, ఢ్యునకు దాత
కీర్తికాయుండైన, కృష్ణమరాజ వ
ర్యుండే సుమేరుధీ, రునకు దండ్రి
వనితాశిరోరత్న, మనజాలు బుచ్చి వెం
కయ్యమ్మ యే కృపా, కరునితల్లి
గంభీరులైన వేంకటరామరాజు నా,
రాయణరాజు లే, రమ్యు ననుజు

గీ. లట్టి శ్రీబుద్ధరాజవం, శాబ్ధిచంద్రు
డైన శ్రీరంగరాజు ప్రా, జ్ఞాళితోడ
సిరులు దీర్ఘాయువును జెంది, వరలుగాత
పుడమినాచంద్ర తారార్క, ముగ దలంప.

మ. ధవునిన్ రంగనృపాలునిన్ మనములో, దైవంబుగా నెంచు
త్యవతీ సాధ్వికి ముక్తి సౌఖ్యము ను మా, తస్వీశ్వరుండుత్త
మ్యవసంప్రాప్తి నొసంగుగాత ననుకం, పాదృష్టి వీక్షించిత,
ద్దివి [illegible] జేరినకారణం[illegible] ప[illegible] ధ్వస్వీడి పూతాత్మయై.

గీ. ధరనుమాపతిభక్తి త, త్పరుడవగుట
రంగరాజండ్రనిన్ను నో, రంగరాజ
ధరను మాపతిభక్తిత, త్పరుడనగుట,
నాదరముతో మహాదేవు, డండ్రు నన్ను

కం. లే[illegible]దంబాశివ, కేశవులకు లేకయుంట, కేశవగిరిజా
తేశులు [illegible]తులో సద్గుణ, రాశిమనయట్లు రంగ, రాజోత్త[illegible]

[illegible], శ్రీరామలక్ష్మీసమ
[illegible] పారదర్వచంద్రములనన్, విఖ్యాతిచేపహారి వి
ద్యోపేత ప్రముఖస్తుతుల్ గనిరి వి, ద్యోపేతులై యీకయి
గావాడంగల రాప్తబంధువుల వే, డ్కన్ రంగరాజాగ్రణి.

సీ. నిరుపమానుండైన, నరసింహరాజ వ
ర్యుండేల సద్గుణా, ఢ్యునకు దాత
కీర్తికాయుండైన, కృష్ణమరాజ వ
ర్యుండే సుమేరుధీ, రునకు దండ్రి
వనితాశిరోరత్న, మనజాలు బుచ్చివెం
కయ్యమ్మయే కృప, కరునితల్లి
గంభీరులైన వేంకటరామరాజు నా,
రాయణరాజు లే, రమ్యు ననుజు

గీ. లట్టి శ్రీబుద్ధరాజవం, శాబ్ధిచంద్రు
డైన శ్రీరంగరాజు పౌ, త్రాళితోడ
సిరులు దీర్ఘాయువును జెంది, వరలుగాత
పుడమినాచంద్రతారార్క, ముగ దలంప.

మ. ధవునిన్ రంగనృపాలునిన్ మనములో, దైవంబుగా నెంచు
త్యవతీ సాధ్వికి ముక్తి సౌఖ్యము ను మా, తన్వీశ్వరుండుత్త
ద్భవసంప్రాప్తి నొసంగుగాత ననుకం, పాదృష్టి వీక్షించితం,
ద్దివిజుల్ చేరినకారణం[illegible] ప్ర[illegible] థ్విస్వీడి పూతాత్మయై.

గీ. ధరనుమాపతిభక్తి, తత్పరుడవగుట
రంగరాజందు నిన్ను నో, రంగరాజ
ధరను మాపతిభక్తి, తత్పరుడనగుట,
నాదరముతో మహాదేవు, డంచు నన్ను

కం. లేక[illegible]దంబాశివ, కేశవులకు లేకయుంట, కేశవగిరిజా
తేశులు [illegible] సద్గుణ, రాశిమనమట్లు రంగ, రాజోత్త

చ. నృపవరబుద్ధరాజన్న [illegible]
ధిపశతకంబు జూచితి వ, తిప్పిమదంబున [illegible]
శతకముజేసినట్టులె ఝు, సంగెదనంటి విరంగరాజత్వ
త్కృపవెలిబుచ్చి మిత్రునిడ, గీర్తియు మాధవభక్తి సామ్యగన్.

శైవభక్త జన మహాశయులారా,

ఆ. రాక్షసహారణంబు,రామాయణంబన్న బంధుహారణమన్న,భారతంబు
పాపహారణమన్న, బసవపురాణంబు, విశ్వదాభిరామ, వినరవేమ.

అను శ్రీవేమనార్యుని వచనానుసారముగాఁ గేవల భృంగీశ్వరావతారుఁడగు పాల్కురికి సోమనాథ మహాకవి బసవపురాణరాజమును ద్విపదకావ్యముగా రచించిన దానియందుఁ గలమహాభక్తచరిత్రములనే యీవృషాధిపశతకమునందుఁ బఠనానుకూల పద్యరూపముగా రచించితి

చ చెలఁది యొకండు పామొకటి, సింధుర మొండునిర్మల భజించియు,
జ్వలితమమైననామమును, శాశ్వతముక్తిని బొందె మానవుల్
గొలిచిన ముక్తికేకొఱఁత! లోకమునందున భక్తకోటికిన్
ఫలములొసంగుదీవ బస, వా బసవా బసవా వృషాధిపా.

అని యీశతకమునందుఁ గల యొనుబదియాఱవ పద్యానుసారముగాఁ దప్పక పరమార్థ దాయకమని యీవృషాధిప శతకమును శివాస్తిక్యమనీషులెల్లరు నాద్యంతంబారసి గుణదోషంబు లాదరపూర్వకంబుగా దెలుపఁ బ్రార్థించుచుంటిని.

ఇట్లు శైవభక్త జనపాదరేణువు,
పెనుమత్స మహాదేవకవి.
ఆ[illegible]మూరు.

ప్రతులువలయువారు:— పెనుమత్స మహాదేవుఁడు
ఆలమూరు.
అని వ్రాసిన బద్ధయ్యగల్లరు.

వృషాధిపశతకము



శ్రీ గిరిజాధవాయ, ఘన, జిహ్మగ చిత్ర విభూషణాయ, నా,
నాగమసేవితాయ, నయ, నాధికవిశ్రుతమూర్తయేః నమ,
స్తే, గవవైరిణే, పశుప, తే, ద్విప చర్మభృతే, శివాయ, శు,
భ్రాగవిభో, యటందు, బస, వాబస వాబస,వావృషాధిపా.

చ శ్రితజనరక్షకుండయిన శ్రీపతిపండిత పండితాగ్రణిన్
సతతము వాక్సరుండపర, శంకరుడా శివలెంక మంచెనన్
స్తుతమతియైన పాల్కురికి, సోముని శ్రీకర మల్లికార్జునిన్
బ్రతిపదమందుగొల్తు, బస, వా బసవా బసవా వృషాధిపా

ఉ. నీదగు పాదపద్మముల, నిత్యమునిమ్మ భజించుచుండునా
మీద భవత్కృపారసమ, మేయముగా వెదజల్లి గావగా
నీదె మదీయ భారమవి, నింద్యచరిత్ర శిలాదపుత్ర యే
వాదులు జేరనీకు బస, వా బసవా బసవా వృషాధిపా.

చ. జినకులకు వైరి పాల్కురికి, శిష్టకులీనుడు సోమనాధపా
వనుడు రచించె దొల్లి బస, వాబసవాబసవావృషాధిపా
యనుమకుటంబుతో శతక, మాస్థను నామకుటంబె జేర్చితిన్
బనివడి నిందుగావ బస, వా బసవా బసవా వృషాధిపా.

ఉ. నీకు కృతిన్ సమర్పణము, నిత్యముదా నొనరించి యుండుటన్
నీకృపకున్ విధేయుడయి, నీపదసేవక సేవకుండనై
వాకొనియుంట బాల్కురికి, వంశపయోనిధి సోమనాథునిన్
బ్రాకట భక్తినెంతు బస, వా బసవా బసవా వృషాధిపా.

చ. శతకములందు దచ్ఛతక, శయ్య మరే శతకంబులందు -౦
చితి మనరాదు పాల్కురికి, శిష్టకలాగ్రణి సోమనాథ వా
క్ప్రతతి కిదేనతుల్ శతక, రాజమనందగు దాని నెన్నవా
కృతికిల శక్యమౌనె బస, వా బసవా బసవా వృషాధిపా 6

ఉ. చోరులు బందిఁబట్టుటకు, జూచి చెరంగున వంగకాయలన్
ధీరత లింగకాయలని, దెల్పుచు భక్తులమన్న లింగముల్
జీరలనుండి వెళ్ళుడన, లింగములయ్యెను వంగకాయల
వ్వారిగ నీవకావ బస, వా బసవా బసవా వృషాధిపా. 7

చ. అసమవిలోచనుండవు మ, హామహిమాన్విత మూర్తి వార్తి చే
మసలుచరాచరంబులను, మన్ననజేయుచు గాచువాడవో
యసదృశ సద్యశస్కనిను, నాత్మనిరంతరము దలంతు దు
ర్వ్యసనుని జేయకయ్య బస, వా బసవా బసవా వృషాధిపా. 8

ఉ. ఇజ్జగతీ స్థలంబున మ, హేశ్వర సత్కృపనుద్భవించుటన్
బిజ్జలభూమిభృన్మునిను, బెద్దగజేసి ధరిత్రినేలనీ
వొజ్జవటంచు బూజలమ, హోన్నతిగా నొనరించి మించెనీ
పజ్జను భీతిలేక బస, వా బసవా బసవా వృషాధిపా. 9

చ॥ సురుచిరగానమున్ సలిపి, శూలిమహోదరపాత్రుడై వసుం,
ధర చిరకాలజీవియగు, తత్వశిఖామణి, నంబెయన్ బురిన్,
స్థిరముగనేలి పేరుగను, శ్రీసకలేశ్వరమాదిరాజయే.
శ్వర కరుణావిధేయు, బస, వా బవా బససవా వృషాధిపా. 10

ఉ. బాధలుగల్గినప్పుడవి, బాపవెతండ్రియటంచు నిన్ను సం
బోధన జేసినంతనె వి, భుండవునై యము నెల్లవారినే
వ్యాధులు నంటకుండపరి, పాలనజేయుదువౌర యుజ్జ్వలగ
వ్యాధుడవంచు నెంతు, బస, వా బసవా బసవా వృషాధిపా. 11

వృషాధిప శతకము.

చ. బసవపురాణ తచ్ఛతక, వైఖరిఁగాంచి పఠించివాంఛతో
బసవమహావతారభయ. భక్తినికొక్కటి వ్రాసినంత మ
ద్రసన పవిత్రమానసిక, రంబురచించితి స్వీకరింపవే
ప్రసవగుళుచ్ఛమల్లు, బస, వా బసవా బసవా వృషాధిపా. 1

ఉ. ఈశతకంబు వ్రాయులకొ, కింతసిమర్థుడగానటంచు భూ
తేశుఁడవాట మద్విమల, హృచ్ఛితసారసపీఠికాంతరా
వేశికతన్ వచించినవి, వేక ధురీణుడవీవె సర్వదు
ష్పాశవిముక్తు జేయు, బస, వా బసవా బసవా వృషాధిపా. 1

చ సకలచరాచరంబులను, సర్వసుపర్వుల గాతువీవు దు
ర్వికటమనస్కులై పరిభ, వింపగజూచెడి శత్రువర్గకా
తుకము హరించు త్వచ్ఛరణ, తోయజముల్ స్మరియింతునన్ను త్య
బక దయతోడజూడ, బస, వా బసవా బసవా వృషాధిపా. 1

ఉ. ఆతురుకాటకన్ ఖలుల, హంకృతి, విత్తులగాదెలెల్లని
ర్భీతిని గాల్చివైచిన గ్ర, పీటము, గేతయగారు సేవ్యధా
త్రీతలమందు జల్లి పది, రెట్లు ఫలింపగ జేసెవానికిన్
భ్రాతవటంచుగొల్తు బస, వా బసవా బసవా వృషాధిపా. 1

చ. బసవమహానుభావ నిను, బల్మరుసంస్మరణంబు జేయుచున్
గొసకువచించు నీబసవ, కోటినెటుల్ బరిపూర్తి జేసి మ
ద్రసన పవిత్రమానటుల, రక్షణజేవె దొత్వత్పదాంబురు
డ్వసతిని గోరుచుంటి, బస, వా బసవా బసవా వృషాధిపా. 1

ఉ. ప్రాకటశాతమంగపురి, బౌద్ధకులీనుడు జైన బౌద్ధచా
ర్వాకమతంబులం, దునుమ, రాలను శర్వుని మూడులేశలన్
జేకొనివైచి శర్వునిప, శీకృతుజేసిన సాంఖ్యతొండనిన్
వాకొనునిన్దలంతు, బస, వా బసవా బసవా వృషాధిపా.

వృషాధిప శతకము.

చ. అసమవిలోచనుండ వన, మాంబక సంహరుడై నవాడవీ
వసమపురాంతకుండవన, మాస్యమహోత్సుడవై నవాడవీ
వసమసుశోజ్వలుండ వన, మాంచిత మూర్తుల నొప్పువాడవో
యసమమహావతార, బస, వా బసవా బసవా వృషాధిపా. 18

ఉ. ఖ్యాతిగమార్గమందునని, యడ్డమువచ్చినదారిజేసె, నా
బోతును, శైవభక్తుని ద, పోధను, జావునువిన్నచో బున
ర్జాతులజేసె. నాముషిడి, చౌడయగారలు వారికెన్నగా
ఖ్యాతివటంచు నెంతు, బస, వా బసవా బసవా వృషాధిపా 19

చ. పటుతరశాపమోక్షణము, బల్లకిపత్త్రన రుద్రభూమిలో
వటధరణీజ మందునని, వాసముజేసెడి భూతపంక్తికు
ద్భట శవదాహధూమవశ, తక్కలభీయించె తదుద్భటాహ్వయో
ద్భటహితనిద్దలంతు, బస, వా బసవా బసవా వృషాధిపా. 20

ఉ ఓత్రిపురాంతకాయనిన, నోయనిలింగముబల్క జేయద
ద్ధాత్రిని శైవులెల్లరును, దక్కనశించిన దజ్జనంబులక్
క్షేత్రగృహంబులన్ మరల, నిల్వగజేసిన గిన్నరయ్యకున్
బాతుడవంచు గొల్తు, బస, వా బసవా బసవా వృషాధిపా 21

చ. శ్వపచుడరణ్యమార్గమున, వంటనుజేయుచు నగ్రజాతుడా
ఖపధమునందు బోవుటను, గ్రస్తముజెప్పులగప్ప జూచితా
నపుడవహాస్యముక్ సలిపి, యగ్రజుడచ్చట గూలెనంత్రి త
చ్ఛ్వపచ విధేయగొల్తు, బస, వా బసవా బసవా వృషాధిపా. 22

ఉ. రివ్వునశంకరుండతిథి, రీతిగవచ్చిన బూరెలప్పముల్
బువ్వమువండి పువ్వులకు, బోవ సుతుండొక బూరెదీయగా
దవ్వులదుంచి గోతనిడి, దండిగ వెండియు వండిబెట్టు ని
మ్మవ్వకు గూర్తువీవ, బస, వా బసవా బసవా వృషాధిపా. 2[illegible]

చ. పరసమయాళినంటక బ, వర్తిలి స్వప్నమునందు బౌద్ధునొ
క్కరుని స్పృశించినట్లు కల, గాంచి పెనంబునఁగాల్చి హాటకే
శ్వరుడు గనంగదానిపయి, జయ్యననిల్చిన వీరశంకరుం
డఁయసముండు సీకు, బస, వా బసవా బసవా వృ॥ 2

ఉ. ధీరుడొకండు భక్తునిగ, తిన్దన బొంతయు గచ్చడంబునుఁ
గేరుచునిచ్చి కొంతవడి, కిన్ దవకిమ్మనలేమి నిర్వ్యదాం
డాః సమస్త వస్త్రములి, డన్ దులబూగమి దేహమిచ్చెన
వ్వారిగ విస్దలంచి బస, వా బసవా బసవా వృ॥ 2

చ. శివుని నమస్కరింపక భు, జింపని నీమముగల్గు సోమసన్
భవులతడంధుసౌటను జీ, సప్రతిమఁ దగమ్రొక్క జేయగా
శివుడు జీనస్వరూపమును, జీల్చి నిజాకృతిదోచె నాడుత్రిత
ద్భవుడవు నీవకావ బస, నా బసవా బసవా వృ॥ 2

ఉ. భూవరుడైన బిజ్జలుడు, మ్రొక్కుచు బూజలొనర్ప మాదమాం
బావరగర్భ శుక్తిఘున, మౌక్తికమ్ము జనించునిన్ననే
నేవిధి సన్నుతించెదఁ, హీశ బృహస్పతి ధాతృముఖ్య స
ద్భావులు జాలరన్న బస, వా బసవా బసవా వృ॥ 2

చ. పరుపడి నర్ధరాత్రిమున, బత్తిరిపాల్ శివపూజకిమ్మనన్
గొరడున బత్రినింబడసి, గొడ్డునబాల్గొని లింగధారికిన్
మొరటద వంకయాఖ్యుడు వి, మోదముతో నిడెదద్ధితున్ నిను
బరువడి గొల్తు మ్రొక్కి బస, వా బసవా బసవా వృ॥

ఉ. వాడల శైవభక్త జన, వస్త్రములంటిన జంపుబానతో
నాడుచునేన్గు మావటియు, సంటిన ఖడ్గలి మూటనాపి జెం
డాడియు బ్రాణమిచ్చిన మ, హాత్ముడు శ్రీమడివాలు మాచయ
బాడెడు నిన్భజియింతు బస, నా బసవా బసవా వృ.

చ. తనపురినెల్లవారు జిన, తత్పరులంచు దలంచి భర్తృత
జ్జనులకు నన్నదానమును, జేయుదలంపగ ముందు శైవునిన్
దినుమనునైజకవ్వను మ, థింప జినుల్ దెగెరందురామె నీ
కనుజయటంచు గొల్తు బస, వా బసవా బసవా వృ॥ 30

ఉ. అయ్యెలతోడ లంజెరిక, మంచు శివార్చన జేయనెంచి తా
నయ్యెడకేగ నిన్నడుగ, నంపినవే జని వారకామినీ
శయ్యను వేషభాషలను, సత్యమటంచుదంచు ముగ్ధ సం
గయ్య భవత్సఖుండౌ బస, వా బసవా బసవా వృ. 31

చ. ముదమున దీపరాజినిడు, పూన్కను నిర్ధనుడై శిరోజముల్
దుదకొక వత్తి జేసి శుచి, తో వెలిగించియొ లింగమూధినీ
సదనమునైతమున్ రజిత, శైలముజేర్చెను నీవుగొల్చు దీ
పదకళియారుదేవ బస, వా బసవా బసవా వృ 32

ఉ॥ శ్రీకరసద్గుణాకర వ, శీకృతి శంకరదేవగాన వి
ద్యాకర సత్కృపాకర వి, భాకరధిక్కరణోగ్రతేజ ర
త్నాకరరాడ్గభీరయశ, హారవికారవిదూర దివ్యబో
ధాకర నిర్వికార బస, వా బసవా బసవా వృ॥ 33

చ॥ అభినవ పంచభక్ష్యముల, నంతముగా నొనరించి మించిదు
ర్లభుడగునంచు నెంచియొక, లక్షయు నెన్బదివేల జంగమ
ప్రభులకు జాల్ పదార్థములు, వడ్డనజేయ భుజించు యల్లమ
ప్రభునకు నన్నమైన బస, వా బసవా బసవా వృ॥ 34

ఉ॥ లీలను మేకపెంటువలె, లింగములంచు దలంచి వాటిపై
పాలభిషేకమెప్పుడతి, భక్తినిజేయగ దండిప్రకోపియై
కాలనుదన్నగొడ్డటను, కాటయకోటడు దున్మెదద్ధితున్
వాలినుతింతు నిన్ను బస, వా బసవా బసవా వృ॥ 35

చ॥ మృడునకు మ్రుగ్గులుంచెదని, మేషములో బదిపుట్ల ముత్తెముల్
బెడిదముగా నొసంగు మన, లింగపసాయిత ఖడ్గపాణివై
సుడివడ జూడగట్టెదుట, జొన్నలు ముత్తెములైన భక్తుడా
బడుగున కిచ్చితౌర బస, వా బసవా బసవా వృ॥ 3

ఉ. ఫాలవిలోచనాలయము, పత్తనమందున లేమిజచ్చులే
శీలమటన్నబూరిగుడి, సెఙ్ దమకుంచమునుంచి చూపగా
ఫాలముసోక మ్రొక్కియొక, పర్దినిగోవెల జూపు మల్లయఙ్
హాళిని గొల్చునట్టి బస, వా బసవా బసవా వృ॥ 3

చ. మరువక శుద్ధ చందనస, మర్పణముఙ్ నిరతంబుజేయుటన్
దరిగధనంబులేమిని నె, దందిగులొందక దానుమోచెయిఙ్
దిరముగ వానపై నరుగ, దీసిననాయిణమూర్తి బంటవో
వరదమహానుభావ బస, వా బసవా బసవా వృ॥ 3

ఉ. శ్రీకపిలేశ్వరంబను పు, రిన్ శివునొక్క- తపశ్వి పాలనున్
జేకొని జేయుచుంటనభి, షేకరఘురిన్ జను గొల్లపిల్ల తా
వాకొనె గాలుజార బస, వా యని దానిని నిల్పితెచ్చుటో
ప్రాకటలీలనుండి బస, వా బసవా బసవా వృ॥ 3

చ. పరువడి నందికేశ్వరుని, భక్తి భజించియె గాంచెమూడువ
త్సరములు గర్భభారమును, దాల్చిపతివ్రత మాదమాంబను
స్థిరముగ సంగమేశుడుప, దేశమొనర్ప బ్రసన్నుడయ్యె నో
వరసుతనిన్నుగావ బస, వా బసవా బసవా వృ॥ 4

ఉ. కంటికికూర్కులేక వెల, కాంతనుగూడి చెలంగివేడుకన్
జంటినిబట్టి దానిని మ, నంబున లింగముగా దలంపనా
చంటపురీశ్వరుండనగ, జాలుమహాత్తర లింగమూర్తి కిఙ్
బంటువటంచు నెంతు బస, వా బసవా బసవా వృ॥ 4

చ. తలపగ గుండెఝల్లను వి, ధంబుననుండెడు దుర్ఘటంపు బా
సల నొనరించి తద్విధిస, సంచరణం బొనరించితీవు భ
క్తుల కనురాగమంబవయి, గోర్కెలనెల్ల ఫలింపజేసి భూ
వలయము నేలితీవ బస, వా బసవా బసవా వృ॥ 42

ఉ. శ్రీమహిత ప్రభావ జిత, చిత్తభవ, స్తవసక్తభావ దు
ష్కామఖలాళి భైరవ ప్ర, శస్త సుధీ జితజీవ గాన వి
ద్యామహిమానుభావ నుత, హైమవతీ ధవ, శైవభావన
స్వామివి నీవదేవ బస, వా బసవా బసవా వృ॥ 43

చ॥ నయరహితుండు బిజ్జలుడ, నారతముగ్ శివభక్తి తీవ్రతన్
గ్రియలు సమస్తముండెలిసి, నీల్గుటకై సుకృతస్వభావుల
ల్లయ మధుపయ్య లత్ములను, లాగగ నీశ్వరుచేత బొందినీ
వయి శపియింపజచ్చె బస, వా బసవా బసవా వృ॥ 44

ఉ. వాటిలుచుండు మద్హృదయ, బంభరమీా బసవాక్షరత్రియో
చ్చాటన మందునంగలర, నంబును బొనమొనర్చి తృప్తినె
ప్పాటను జెందకుంట బస, వా బసవా బసవా యటంచు నీ
పాటను బాడుచుండు బస, వా బసవా బసవా వృ॥ 45

చ. శివునెడ భక్తిగల్గినను, శీర్షము ద్రెంచుక బొందుమాాయనన్
భవిజనులెల్ల రామయక, నందల ద్రెంచుక నూరదిర్గుచున్
భువినొక నేదురోజులకు, మొండెముపై శిరముంచి మించెద
ధ్భవహితు నిన్దలంచి బస, వా బసవా జినవా వృ॥ 46

ఉ. శాశ్వతమూర్తి వీవని వి, చారమొనర్చియె భట్టివిక్రమా
ర్కేశ్వరనామసచ్ఛతక, మింతకుబూర్వమె యోమహోక్షరా
జశ్వరచించి నీకునుప, హారనివేదనజేసి నాడపా
పాశ్వసితుండగాగ బస, వా బసవా బసవా వృ॥ 47

చ. నినుగను నీసమీపధర, శివరపుత్రిక గోరిమేడపై
ననిశముసంస్మరించి భ్రమ, రాకృతిదాల్చి నినున్ గమింపనీ
వనువగు మల్లికార్జునుడ, వైతివి పత్నిగబూన భక్తపా
వన భ్రమరాంబికాఖ్య బస, వా బసవా బసవా వృ॥ 48

ఉ వందిత నిశ్చలత్వమున, భాసురుడైన మహాత్మునా శినా
నందుని యత్తకొంతలువ, నంబున హాస్యముజేయ శిష్యుడు
లోకుందె మృగంబులౌదురన, నొప్పుగగాచిన దెల్గుబొమ్మయన్
వందనమంచు గొల్చు బస, వా బసవా బసవా వృ॥ 49

చ. సమయులు శైవభక్తిని బ్ర, శంసయొనర్చెదు ఘోరకాల స
ర్పముగలనీ ఘటంబుదెరు, వంగలవేయని నన్ ఘటస్థన
సర్పము నొకలింగమట్లొడసి, పట్టినదేడరదా నయాహ్వయున్
బ్రిమదమునన్ భజియించు బస, వా బసవా బసవా వృ॥ 50

ఉ. పారిషదాళికన్నమిడు, వాంఛనుదండిగ వండిరండనన్
వారక బాలుడొక్కరుడు, వచ్చియెబెట్టు మటన్న బెట్టువో
వారలకెల్లజేయునది, వానికెజాలమి గొరిసిగ్గుచే
వారక నిస్దలంచె బస, వా బసవా బసవా వృ॥ 51

చ. హరుడవు జీవకోటికి భ, యంకరమూర్తివి దుర్జనాళికిన్
వరుడవుసజ్జనావళికి, బాలనజేయగ సంతతంబు శం
కరుడవు భక్తకోటికి వి, కారవిహీనుడవైన వాడవో
వరదనమస్కరింతు బస, వా బసవా బసవా వృ॥ 52

ఉ. మాదరదూడయాహ్వయుని, మజ్జనజీవన పంకమేనిశన్
బాదములంటి ప్రొద్దుటకు, బాగగులుంద్విజ కుష్ఠరోగితా
నాదరమొప్ప నాబురద, యందున బొర్లియ రోగియయ్యె మీ
పాదజలంబులట్లు బస, వా బసవా బసవా వృ॥ 53

చ. పనియొనరింపలేని యొక, బానిసెపాపదు లింగధారియై
పనిగొనవచ్చినంత బద, పద్మములంగదు గంగభార్య శం
కను గొనజేతులందరిగి, గ్రోలిన తత్కళియంబ భక్తప
ద్వనజ విధేయుగొల్తు బస, వా బసవా బసవా వృ॥ 54

ఉ. కోరికదేవతార్చనకు, గోసినపూవుల భార్యమూర్కొనన్
జారుతరాంగముల్ నరుక, సాగినభక్తుని నారసింగనై
నారను చక్రివర్తినిన, నాంతమర్మిలిగొల్చునట్టి దు
ర్వార ఘనుండవీవ బస, వా బసవా బసవా వృ॥ 55

చ సవరదనాచయాఖ్యునిని, జపరిమదామణికిఁ జనించునా
కవలులయందు నొక్కనికి, గట్టుచునుండగ లింగమట్టె రెం
డవసుతుడుం జనించినద, టాలున నావలబారవైచెద
ద్భవహితునిస్థలంచి బస, వా బసవా బసవా వృ॥ 56

ఉ. కట్టెలనమ్మిభక్తులకు, గ్రాసముబెట్టగ వేయిమాడలన్
బెట్టుటజూచి భక్తపద, పీఢ్రిజలంబులుజల్ల బంగరా
గట్టెలగాంచి విస్మయత, గాంచుచు మోళిగమారయాంఘ్రులన్
బట్టినదిట్టవీవ బస, వా బసవా బసవా వృ॥ 57

చ. సమయజినుల్ సమస్తపశు, జాలముబందెల బెట్టినంతనీ
రము కసవుఁ గ్రహింపకయు, గ్రొలగభీతిలిపీడుచో నిషే
ధముద నిరాపరాధల బ, దంపడి గోవుల జీవ కేతయఁ
బ్రిమదమునన్ భజించు బస, వా బసవా బసవా వృ॥ 58

ఉ. మున్ను శివుండునంబికిదు, పోల్కొనుగిన్నర బ్రిహ్మయాభి ధుం
డన్నము బెట్టుటఁ గుడుచు, నాసనుబోయెదు భక్తుజూచిరా
లెన్నుచు సర్ధరాసులుగ, నిచ్చినయాకల కేత బ్రిహ్మయఁ
బ్రిన్ననగొల్చునట్టి బస, వా బసవా బసవా వృ॥ 59

చ. జినులను శైవులన్ సమత, జెప్పెదనంచును బిజ్జలుండు బ
ల్కినవిని భక్తులందలచి, లింగవసాయిత ఖడ్గపాణివై
ఘన శివనాగుమయ్య కర, కంజము బిండుచు బాలుజూపుపా
వనతరమూర్తి వీవ బస, వా బసవా బసవా వృ॥ 60

ఉ. మేదిని శైవభక్తులు ద, మిన్ బసవండు త్వదీయపాదముల్
భేదములేక గొల్చెడి నొ, లేదొ గనుంగొనుడన్న వచ్చితిన్
గాదనకీశ దెల్పుమన, గర్భమునన్నిను సిద్ధరామ సం
వాదముదీరజూపె బస, వా బసవా బసవా వృ॥ 61

చ. తడిసిగిరీశుడొక్కని శి, దంగుళి మారయపంచకేగినన్
వడకెడుభక్తుడంచు తన, పాకనుగాల్చి చలిఱ్ఱవిగిర్చినీ
రిషు మడివిత్తులార్చుచును, నెత్తుచుదంపుచు వండిబెట్టినె
వ్వడి నిదదాప్తబంధు బస, వా బసవా బసవా వృ॥ 62

ఉ. బైనుడొకండువాదమును, సల్పివటద్రుమమగ్నిగాల్చినన్
దానిని వెండినెప్పటి వి, ధంబున భూతినిజల్లి నిల్పెదృ
క్కోణముఖం గదల్చియుల, గోప్రరి బ్రహ్మయ తత్పదాంబువుల్
బానమొనర్చునట్టి బస, నా బసవా బసవా వృ॥ 63

చ॥ కడవలనంబినిత్యమున, ఖండముగానిడి వేయిదీపముల్,
మృడునకుసర్థమెల్లనవ, లీలవ్యయించియు లేమిచేతవీ
డ్వడి తలవెంట్రుకల్ దనువు, వహ్నికినాహుతిజేయబోవు స
వ్వడిగనిగాచితీవ, బస, వా బసవా బసవా వృషాధిపా 64

ఉ॥ మెంషుగశంకరాప్లవని, మిత్తముచెర్వునుబుట్టుగుడ్డిరు
త్తాండియొకండు దర్విప్పటకు, దాటినినొడ్డునగట్టదెంచుచో
సందుగగన్నులిచ్చికరు, ణింపవె దండిగశతుర్లొండొరుల్
భండనమందుజావ, బస, వా బసవా బసవా వృషాధిపా. 65

చ॥ వివిధవిచిత్రచిత్రముల, వేడ్కదలంపక కేవలోత్సుక,
ప్రవిమలభక్తియుక్తి, బస, వా బసవా బసవా యటందు మ
ద్భవికముజూచి తా తువని, తావకపాదములాశ్రయించెదర్
భవనిటలాక్షదేవ, బస, వా బసవా బసవా వృషాధిపా. 66

ఉ॥ కోరినినుర్ భజించుటలు, గోటిభవంబులజేయుపుణ్యసం
స్కారమునర్ లభించునటు, గాకమరొక్కవిధంబుచేతజే
కూరదుభక్తితోడమది, గోరిభజించెదగావుమయ్య వి
స్ఫారకటాక్షదీక్ష, బస, వా బసవా బసవా వృషాధిపా. 67

చ॥ వికలతజెందినప్పుడు వి, వేకముతో నినుసంస్మరించినన్
సకలముజక్కనౌచుగొన, సాగుసమస్తము నీమహాత్వమిం
తికనుబుధుల్ వచించినవి, ధంబునవత్సలమందినాడదా
నకమహిమంబుగంటి, బస, వా బసవా బసవా వృషాధిపా. 68

ఉ॥ తిట్టినదిట్టనిమ్మొరులు, దెప్పినదెప్పగనిమ్ము కొట్టినన్
గొట్టగనిమ్ము నీస్మరణగూడదటన్న ననంగనిమ్ముచే
బట్టినబట్టనిమ్మనను, బట్టకవీడినవీడనిమ్మనిన్
బట్టితివీడనింక, బస, వా బసవా బసవా వృ॥ 69

చ॥ కొనకుమహాప్రయత్నమున, గుందెటికొమ్మనుజూడవచ్చునే
టిసుమునతైలమందనగు, నెండమరీచికలందునీరమున్
విసువకసందవచ్చును వి, వేకవిహీనుని నీసమర్చన
వ్యసనునిజేయలేము, బస, వా బసవా బసవా వృ॥ 70

ఉ॥ శ్రీపతిపండితుర్ ద్విజులు, జేరకయేవెలివేసి నిప్పిడన్
వేపగజమ్మికొమ్మలకు, భీతిలునగ్నినిమూటగట్టినా
బాపలకిండ్లయందు బెజ, వాడపురంబున నుండకుండగా
బాపెనునిన్దలంచి, బస, వా బసవా బసవా వృ॥ 71

చ॥ అలశివవెంకమంచెనబు, ధాగ్రిణినిత్యముగా శికాపురిన్
గలశివుబూజజేయుటకు, గా బదివేళ్ళనుగోసిజేసి నా
వలబదివేళ్ళులంబడసి, భాసిలెనంద్రు పురాణమందు బ్రా
బలుకు నొప్పదీవ, బస, వా బసవా బసవా వృ॥ 72

ఉ. తల్లియుదండ్రివన్నయును, ద న్యునెయ్యెడవీవె యూనుదుల్
గల్లలు గావు గావుమిక, గారియ బెట్టక గూర్మినించినా
యుల్లమునందు నిల్వవయ, యోయికదిక్కవరయ్య జియ్యనా
పల్లనముల్ సహింప బస, వా బసవా బసవా వృ॥ 73

చ. శివుని నమస్కరింపమికి, జెన్నగు గన్నులు వోవరంగడా
శివుని నుతించి కన్నొకటి, జేకొనె రెండవకన్ను సామికిఁ
శివసముడైన పాల్కురికి, శిష్టకులాగ్రిణి సోముడిచ్చెద
ద్భవసము నిన్దలంచి బస, వా బసవా బసవా వృ॥ 74

ఉ. ఘోటకరాజి దెమ్మనుచు, గొంతధనమ్మును బిజ్జలుండునీ
కోటమిలేకొసంగిన మ, హోద్ధతి శైవులుగోర నిచ్చుటన్
జేటగునంచు నక్కలను, జేర్చిన గుర్రములయ్యె గాదెనీ
పాటవ మద్భుతంబు బస, వా బసవా బసవా వృ. 75

చ. శివునకు దల్లిజచ్చెనని, చింతిలిసాకిద దల్లిసాచు నీ
శివునకటంచు బెజ్జమవ, చించుచు లింగమునందు నాత్మసం
భవుడను భావముంచి తన, పాలనొసంగి కృశింప నేడ్వ గా
నవె జననీయటంచు బస, వా బసవా బసవా వృ॥ 76

ఉ. కంచిగినేగితాండవ వి, కారు హరుంగని పక్షపాతకో
గాంచితుగాదలంచి ధన, మంతవ్యయించియు నిష్ఫలత్వముం
గాంచి మృతుండ నౌదునను, నాట్యన మిత్తడిసెంచితీవు ని
ర్వంచిత భక్తుడంచు బస, వా బసవా బసవా వృ॥ 7[illegible]

చ శివుఁడయిబ్రాకెసీచెలది, చేటనిదూపాడువంగదుంపురిల్
శివుఁడయిరాల భార్యనుద్య, జింపగ నూదినచోటుదక్కమేఁ
భవునకు బేలనక్కనయు, నారికజచ్చెదనన్నగాచితే
పవిమల దేహివౌచు బస, వా బసవా బసవా వృషాధిపా. 78

ఉ భూమిపయిన్ శిరాలుకథ, బూర్ణముగావిని శెట్టినంబినిన్
భీమునిజెప్పరాదు వెలి, బెట్టితినా వని సంగళవ్వతో
హైమవతీతఁ దరిహ, లాయుధునింబతి బిక్షగోరదల్
స్వామియుగంబునిచ్చు బస, వా బవా బససవా వృషాధిపా. 79

చ. తొలుతనెవచ్చు మీనమఁది, ధూర్జటిదేయని పీడుబుద్ధితో
వలగొన నేడురోజులట్లు, వచ్చిన మీనమెవచ్చుచుండ నీ
వలనది వచ్చినన్ విడుతు, బ్రాణములంచడి భర్తుడన్ననా
గలను బ్రసన్నమైన బస, వా బసవా బసవా వృషాధిపా. 80

ఉ. భాసిలు నందికేశునిను, భర్గుడుతా బసవేశ్వరాకృతిన్
వాసిగ మర్త్యలోకమున, వాసముజేయుమటంచు బల్కకై
లాసమునందు నుండిమె వి, లాసముగా వెసబంప భూమినం
వాసము జేసితీవ బస, వా బసవా బసవా వృషాధిపా. 81

చ॥ విడుపక వేయిదీపములు, బెట్టి మహేశునినొల్వగాజినుల్
గడగిఘృతంబొసంగనటు, గట్టడిజేయగనీట్రితోడనే
గుడినిడదీపముల్ బళులు, గూలునెడన్ నమినంది నెంచినిన్
వడివినుతింపగాచు, బస, వా బసవా బసవా వృ॥ 82

ఉ॥ జంగమకోటికీప్సితము, శంకనొసంగగ శంగమేశ్వరుం
డంగవికారజంగమన, మాకృతి మూడవకన్నుగోరగా
బొంగుచునద్దమందతని, మోమున మూడవకన్నుజూపి గా
వంగ నమస్కరించు, బస, వా బసవా బసవా వృ॥ 83

చ॥ స్థిరతరభక్తి చేతనను, జేయకపూజలుముక్తి లేదు త
త్పరతమనంబునందు బస, వా యని బల్కిన ముక్తి చేకుఱున్
బరువడినెల్లవారలక, నారతమోగిరిజాతయంచు నీ
శ్వరుడెవచించెమున్ను, బస, వా బసవా బసవా వృ॥ 84

ఉ॥ సాహసబుద్ధి చేతకొ్న, సాగునటంచుదలంచి నీదునై
వాహికసత్ప్రబంధమును, వ్రాయగబూనితి బూర్తిగాగనా
గ్వాహినికిన్ద్వదుత్తమ కృ, పారసధారలొసంగుముత్తరా
డ్వాహజవంబుగల్గ, బస, వా బసవా బసవా వృ॥ 85

చ. చెలదిఱొకండుపాముకటి, సింధురమొందునినున్భజించియు
జ్వలతమమైననామమును, శాశ్వతముక్తిసిబొందెమానవుల్
గొలిచినముక్తికేకొరత, లోకమునందున భక్తకోటికిన్
ఫలములొసంగుదీవ, బస, వా బసవా బసవా వృ॥ 86

ఉ. రాణనెసంగునై భవవి, రాజితబిజ్జల చక్రవర్తి క
ల్యాణపురంబునందు సచి, వాగ్రణిగా నినుజేయగోరి వి,
శ్రాణనముల్ విశేషముగ, నల్పమహోదధిగాబురంబు గీ
ర్వాణవిచిత్రమయ్యె, బస, వా బసవా బసవా వృ. 87

చ॥ అభిమతిమిత్తుగోరుకొను, మంచను శంకరదాసికీశ్వరుం
డభిముఖుడై వచింపగదిరి, యామతరిన్ దివసంబునంబలెన్
విభవమెలర్పజూపునిడ, వేడగమూడవకన్నొసంగుత
త్ప్రభుడవునీవకావ, బస, వా బసవా బసవా వృ॥ 88

ఉ॥ రాజ్యమునంజనందరబు, రద్విషుభక్తులజేయగోరి సాం
మ్రాజ్యమునిచ్చినన్శివు డు, మాధవభక్తినిబూన నన్నసా
యుజ్యదుదుగ్రింపనెంచియెయు, హాగణపాలుడులింగవంతుగా
బ్రాజ్యునిజేయనెన్ను, బస, వా బసవా బసవా వృ॥ 89

వెదకిననిద్ధరిత్రిపత్రిభ, వింపడునొక్కఁడు శైవభక్తితోఁ,
నదిబహుచిత్రమోహార ద, యామయగావగదేయటంచునా
రదుడువచింపగానిమ్మ, రాస్థలిశైవమతప్రతిష్టకా
స్పదదవటంచుబంమ, బస, వా బసవా బసవా వృ॥ 90

ఉ. నీపరిపాలనంబున న, నేక మహాశివభక్తులర్థులై
నీపదపద్మముల్ దలచి, నీదునపర్వలవంపు ముందుగా
నీపురిజేరి నిన్నడిగి, నీకువరంబులొసంగి రంతనీ
ప్రాపును దాప్రగోరి బస, వా బసవా బసవా వృషాధిపా. 91

చ. ఎదదలపోసి చెన్నబస, వేశ్వరుడే నిరతంబు భక్తితో
సదనుల లింగమూర్తి వగు, సద్గురుమూర్తి వటంచు నెంచినీ
పదములె నమ్మి గొల్చుబహు, భంగులమంగల సర్వమంగల
ప్రదుడవటంచు నిన్ను బస, వా బసవా బసవా వృ॥ 92

ఉ. శైవులజూచి మొక్కిబహు, సంతసముంగని వారివారి కే
సేవిమః ప్రియంబులొ య, వేయొనగూర్చి మహాదరంబుగా
సేవలొనర్చి దీవెనల, జేయుడటంచు శిరంబువంచి స
ద్భావముతో మెలంగు బస, వా బసవా బసవా వృ॥ 93

చ. ఉపలజిన స్వరూపమున, నుక్కునుబోసియు దానిముంగలన్
ద్రిపురహరుంజలింపకయు, నిల్పుమనంగ మహాగ్రమూర్తియై
శపథముజేసి కట్టెదుట, శంకరదాసి నశింపజేసె నీ
కపర శివుండతంచు బస, వా బసవా బసవా వృ॥ 94

ఉ. నీమహిమంబులన్ నుడువ, నీరజ గర్భునికైన శక్యమే
నీమహనీయమూర్తిని గ, ణింపగ మారునికైన శక్యమే
నీమృదువాక్చమత్కృతుల, నేర్పునరస్వతి కెన్న శక్యమే
పామరుడెట్లు మెంచు బస, వా బసవా బసవా వృ॥ 95

చ॥ మునుకొనినీపదంబులకు, మ్రొక్కుశిరంబుశిరంబు భక్తితో
బనివడిపూజలర్గొనలుపు, పాణులుపాణులునేకదృష్టితో
నినుగనుచూపుచూపు, నిను నిత్యముబాడెడుజిహ్వజిహ్వయ
ప్పనఘిదెబూనుమయ్యా, బస, వా బసవా బసవా వృ॥ 96

ఉ॥ నీదగునామధూత్మజన, నీజనకాదులునాకు బెట్టిరా,
మీదమదీయపుత్రునకు, మేలని నీసుతనామముంచితిన్,
నాదయితాహ్వయంబగజ, నామమునన్ స్వకుటుంబినంచు, నీ,
పాదములొత్తనిమ్ము, బస, వా బసవా బసవా వృషాధిపా. 97

చ॥ మొదట శిలాదమౌనిమ్రుడ, మూర్తికిమ్రొక్కి తపంబుజేయగా,
నెదుట శివుండునిల్చి వర, మిచ్చెదినన్ను సుతుండు, శైవమున్,
వదలనివాడుగానిమెడ, వానిశిరంబును ద్రుంతునిమ్మనన్,
బదపడినిన్నొసంగె, బస, వా బసవా బసవా వృషాధిపా. 98

ఉ॥ కోరికలన్ సమస్తమును, గోసినిరూఢమనస్కుడై యహం,
కార విహీనుడై గరళ, కంఠుని విస్మయమందునట్లునిన్,
మీరి చరించువాడొకడు, మేదినియందుదయంబునందునే,
స్వైర విహారధీర బస, వా బసవా బసవా వృషాధిపా. 99

చ॥ వదలక సర్వకాలముల, వాక్కుననిన్ను స్మరించుచుంటినా,
హృదయపయోజపీఠివసి, యుంచి కృపారసమూర నన్మదా,
పదలను బాపవెందులకు, బాపురెశంకరుడందురందరా,
పదమునె నమ్మియుంటి, బస, వా బసవా బసవా వృషాధిపా. 100

ఉ॥ ప్రేముడితోడనన్నుగని, పెంచెను బ్రహ్మయగౌంగ భద్రమాం,
బా విభుషణంబు, నీమమున, మస్త బుధాదరణీయ శైవమే,
శ్రీమహాదేవ నామకుడ, శ్రీపెనుమెత్స నవప్లవాయుదర్,
బాముల బెట్టకయ్య, బస, వా బసవా బసవా వృషాధిపా. 101

చ॥ జయజయ మంగళాలయ, ని, శాపతి భూషణ కల్పకారణా,
జయజయ సద్గుణాలయ, ప్రశస్త, సమస్తపశుప్రపోషణా,
జయజయ భక్తహృన్నిలయ, శాశ్వత నిర్మలచారుమూర్తి, య,
వ్యయుడ వటంచుగొల్తు బస, వా బసవా బసవా వృషాధిపా. 102

ఉ॥ ఈతరిగూర్చితీశతక, మీశ్వరకార్తిక శుద్ధపౌర్ణమిన్,
ఖ్యాతిగ శాలివాహనశ, కాబ్దములెన్నగ రత్నబాణది,
గ్వాతమృగాంక1859సంఖ్యయయి, రాజిలనాహిమధామభార్గవమై,
పాతక తూలవహ్నీ, బస, వా బసవా బసవా వృషాధిపా. 103

చ॥ కపటవిహీనులై యసిత, కంధరభక్తిని యీమహావృషా,
ధిప శతకంబు నీవసుమ, తిన్ బఠియించిన విన్నవ్రాసినన్,
గృపను సమస్త సంపదల, నిత్యమొసంగి యఖండవైభవ,
స్వపద మొసంగుదీవ, బస, వా బసవా బసవా వృషాధిపా, 104

చ॥ బసవకులుండనేబసవ, భక్తుడనే బసవ ప్రియుండనే,
బసవనుతుండనే బసవ, పాలితుడన్, బసవాప్తబంధుడన్,
బసవసమాఖ్యుడన్ బసవ, పాదరజః కలితోత్తమాంగుడన్,
బసవనినున్ స్మరించి, బస, వా బసవా బసవా వృషాధిపా. 105

వృషాధిప శతకము

సంపూర్ణము.